వధూవరులకు మాజీ మంత్రి ఆశీర్వాదం

సిద్దిపేట : వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

చిన్నకోడూరు: గంగాపూర్‌లో వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి

సిద్దిపేట,నవంబర్ 14 : సిద్దిపేట పట్టణం లోని పలు వివాహాలకు గురువారం మాజీ మంత్రి హరీశ్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గంగాపూర్ మాజీ సర్పంచ్ రామాగౌడ్ కుమారుడి వివాహం జరుగగా వారి నివాసంలో నూతన వధూవరులను హరీశ్‌రావు ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, నాయకులు పాల సాయిరాం, ధర్మవరం బ్రహ్మం, శంకర్ ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

హుస్నాబాద్‌రూరల్, నవంబర్ 4 : ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్‌ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పోతారం(ఎస్)లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. మండల వ్యాప్తంగా కొనుగోళ్లు ముమ్మరంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి సూరంపల్లి పరశురాములు, నాయకులు వెర్సి నాయక్, సత్యం నాయక్, జేరిపోతుల లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

హైనా దాడిలో 17 జీవాల మృత్యువాత

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్14: హైనా దాడిలో జీవాలు మృతి చెందిన సంఘటన మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో చోటు చేసుకుంది. గురువారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఒగ్గు కొమురయ్య బుధవారం రాత్రి దొడ్డి లోకి గొర్లను పంపించి ఇంటికి చేరాడు. గురువారం తెల్లవారుజామున వెళ్లి చూడగా హైనా దాడిలో 17జీవాలు మృతి చెంది ఉన్నాయి. ఈ ఘటనలో కొమురయ్యకు సుమారు రూ. లక్ష నష్టం వాటిల్లింది. సంఘటన స్థలాన్ని పశుసంవర్ధక, అటవీశాఖ అధికారులు సందర్శించి పంచానామా నిర్వహించారు. ఆర్థికంగా నష్టపోయిన కొమురయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపీపీ యాదయ్య, గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బాధితులకు ఆర్థిక సాయం అందజేత

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 14 : మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్ గ్రామానికి చెందిన తాపీమేస్త్రీ గండు నరహరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం రూ. 25 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. వల్లంపట్ల, రేబర్తి, లద్దునూర్, గాగిళ్లాపూర్, మద్దూరు గ్రామాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు.

మద్దూరు(ధూళిమిట్ట) : ఆర్థిక సాయం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), నవంబర్ 14 : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది ఎర్మని ఎల్లవ్వ ఇటీవల మృతి చెందింది. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

కొమురవెల్లిలో..

కొమురవెల్లి, నవంబర్ 14 : కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన శివలింగు బుదవ్వ అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి పరామర్శించి, రూ.5వేలు ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.కొమురవెల్లికి చెంది న సామాజిక కార్యకర్త గొల్లపల్లి ఆంజనేయులు మృతురాలి కుటుంబానికి రూ.5వేలు అందజేశారు.

మధ్యాహ్న భోజనం చార్జీలను పెంచాలి

కొమురవెల్లి, నవంబర్ 14 : రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మధ్యాహ్న భోజనం చార్జీలను పెంచాలని ఎస్‌ఎఫ్‌ఐ చేర్యాల రెవెన్యూ డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్‌కుమార్ అన్నారు. గురువారం ఎస్‌ఎఫ్‌ఐ నాయకులతో కలిసి కొమురవెల్లి ఎంఈవో రమేశ్‌కు మధ్యాహ్న భోజనం చార్జీలను పెంచాలని వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి సంవత్సరమవుతున్న విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని, ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

వినతి పత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు విక్రమ్, సమీర్, అరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

సర్వేను పరిశీలించిన ఆర్డీవో

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 14 : కుకునూరుపల్లి మండల కేంద్రంలోని తహసీల్‌ను గురువారం గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక, రాజకీయ, విద్య, కుల గణన సర్వే జరుగుతున్న తీరును సూపర్‌వైజర్లను అడిగి తెలుసుకోవడంతో పాటు సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, ఎంఈవో సత్తయ్య ఉన్నారు.

కుకునూరుపల్లి తహసీల్‌లో సర్వే తీరును అడిగి తెలుసుకుంటున్న ఆర్డీవో చంద్రకళ

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

సిద్దిపేట టౌన్,నవంబర్ 14 : సిద్దిపేట విపంచి కళానిలయంలో జనవరి 4,5న జరిగే తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘ అధ్యక్షుడు ఈశ్వర్ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో గురువారం మహాసభల సన్నాహక సమావేశం నిర్వహించారు. నేతలు ఎల్లయ్య, మధు,గోవర్దన్,చంద్రరెడ్డి, సత్యం, స్వామి, రవీంద్ర,అశోక్, విష్ణు పాల్గొన్నారు.

హెచ్చరిక ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అగు శ్రీమతి చెల్లన్నగారి శ్రీదేవి @ మోరే శ్రీదేవి, తండ్రి: చెల్లన్నగారి కృష్ణాజీరావు, భర్త: మోరే రాములు, నివాసం: నాగపూర్, మహారాష్ట్ర గారు తన ఉమ్మడి ఆస్తుల కొరకు చేర్యాల గ్రామమునందు గల వ్యవసాయ భూములు మరియు నివాస గృహముల గూర్చి ఆస్తి పంపకముల కొరకు మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి సిద్దిపేట గారి కోర్టు నందు దావా OS NO. 93/2022, మరియు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ సిద్దిపేట గారి కోర్ట్ నందు అప్పీల్ CMA NO 16/2024 లను చెల్లన్నగారి కృష్ణాజీరావు మరియు ఇతరులపై వేసి ఉన్నారు. ఇట్టి దావా మరియు అప్పీల్ విచారణలో ఉన్నది ఇట్టి దావా మరియు అప్పీల్‌లోని స్థిరాస్తులు (1) చేర్యాల గ్రామములోని వ్యవసాయ భూముల సర్వే నెంబర్ 119 విస్తీర్ణం ఎ. 1-39 గుంటలు, సర్వే నెంబర్ 120 విస్తీర్ణం ఎ. 2-06 గుంటలు, సర్వే నెంబర్ 130 విస్తీర్ణం ఎ. 8-00 గుంటలు, సర్వే నెంబర్ 1302/బి విస్తీర్ణం ఎ. 14-05 గుంటలు, సర్వే నెంబర్ 134/1 విస్తీర్ణం ఎ. 8-04 గుంటలు, సర్వే నెంబర్ 136/ఏ విస్తీర్ణం ఎ. 3-00 గుంటలు, సర్వే నెంబర్ 135 విస్తీర్ణం ఎ. 1-25 గుంటలు, సర్వే నెంబర్ 133/1 విస్తీర్ణం ఎ. 13-25 గుంటలు, సర్వే నెంబర్ 117 విస్తీర్ణం ఎ. 17-17 గుంటలు, సర్వే నెంబర్ 131/ఏ1 విస్తీర్ణం ఎ. 1-14 గుంటలు, సర్వే నెంబర్ 1299/1/1 విస్తీర్ణం ఎ. 6-36 గుంటలు, సర్వే నెంబర్ 1300 విస్తీర్ణం ఎ. 9-01 గుంటలు, సర్వే నెంబర్ 130/ఏ1 విస్తీర్ణం ఎ. 0-17 గుంటలు సర్వే నెంబర్ 130/ఏ/4 విస్తీర్ణం ఎ. 1-30 గుంటలు, సర్వే నెంబర్ 137/ఏ విస్తీర్ణం 0-17 గుంటలు, సర్వే నెంబర్ 452 విస్తీర్ణం ఎ. 0-19 గుంటలు, సర్వే నెంబర్ 455 విస్తీర్ణం ఎ. 6-30 గుంటలు, సర్వే నెంబర్ 953 విస్తీర్ణం ఎ. 1-18 గుంటలు, సర్వే నెంబర్ 958 విస్తీర్ణం ఎ. 1-15 గుంటలు, సర్వే నెంబర్ 964 విస్తీర్ణం ఎ. 2-28 గుంటలు మరియు సర్వే నెంబర్ 965 విస్తీర్ణం ఎ. 1-18 గుంటలు.

(2) చేర్యాల గ్రామము నందు గల ఇల్లు మరియు ఖాళీ స్థలంలోని ఇంటి నెంబర్ 15-48 గల దాని విస్తీర్ణం 2000 చ.గ.లు మరియు ఇల్లు ఖాళీ స్థలంలోని RCC దాబా మరియు గూనపెంకుటిల్లు, ఇంటి నెంబర్ 1-25 గల దాని విస్తీర్ణం 263 చ.గ.లు గలవి.

చేర్యాల గ్రామము నందు గల పై సర్వే నెంబర్లలోని వ్యవసాయ భూములు మరియు పై ఇంటి నెంబర్లలో గల నివాస గృహములపై దావా నెంబర్ OS 93/2022 మరియు అప్పీల్ నెంబర్ CMA 16/2024గల కేసులు పెండింగ్‌లో ఉన్నందున ఇట్టి వ్యవసాయ భూములు, గృహములను ఎవరు కొనుగోలు చేయరాదని లోగడ ఈనాడు దినపత్రికలో తేది. 10-04-2022 హెచ్చరిక ప్రకటన చేసి ఉంటిమి. అయినప్పటికి ఇట్టి దావాలలోని ప్రతివాదులు పై ఆస్తులను తడిసిన రవీందర్ రెడ్డి సయ్యద్ ఖలీమొద్దీన్ అహ్మద్ మరియు ఒసామా వక్రొద్దిన్‌లతో డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ GPA దస్తావేజల నెంబర్ 4730/2024 తేది 23-10-2024, 3898/2024, తేది: 29-08-2024న చేసినట్టు తెలిసినది. కావున వీరిని పై దావాలలో ప్రతివాదులుగా చేర్చుటకు సిద్ధపడుచున్నారు. కావున ఇట్టి స్థిరాస్తులను ప్రతివాదులుగాని మరియు తడిసిన రవీందర్‌రెడ్డి సయ్యద్ ఖలీమొద్దీన్ అహ్మద్ మరియు ఒసామా వక్రొద్దిన్‌లతో ఎటువంటి క్రయ విక్రయాలు జరిపిన మరియు నిర్మాణ పనులు చేసినచో చెల్లనేరవని హెచ్చరించుచున్నాము. అయినప్పటికి ఎలాంటి లావాదేవీలు జరిపినచో బాధ్యులపై చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడునని హెచ్చరిస్తున్నాము.

(ఇట్టి ప్రకటన నా క్లయింట్ కోరిక మేరకు ఇవ్వనైనది)

సం/- కిరణ్ పాలకుర్తి, జి.హరికృష్ణ, న్యాయవాదులు

కిరణ్ పాలకుర్తి & అసోసియేట్స్

సరూర్ నగర్, హైదరాబాద్. సెల్: 7893663999, 9849691959

ఇసుక, మట్టి అక్రమ రవాణాను అరికట్టాలి

బెజ్జంకి, నవంబర్ 14 : మండలంలో జరిగే ఇసుక, మట్టి అక్రమ రవాణాను అరికట్టలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి బీఆర్‌ఎస్ నాయకుడు కనగండ్ల తిరుపతి గురువారం వినతి పత్రం అందించారు. కేజీబీవీ పాఠశాలకు గ్రామపంచాయతీ ట్రాక్టర్లచే మట్టి కొట్టి ఇవ్వడంతో గ్రామ పంచాయతీల్లో చెత్త పేర్కొపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. మండలంలో అక్రమ మట్టి, ఇసుక రవాణాను అరికట్టి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

ప్రణాళికతో చదివి విజయాలను అందుకోవాలి

కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట అర్బన్, నవంబర్ 14 : విజేతలకు ఆదర్శంగా తీసుకొని ప్రణాళికాబద్ధంగా చదివి విజయాలను అందుకోవాలని కలెక్టర్ మను చౌదరి యువతకు సూచించారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా లైబ్రరీలో అవసరమైన వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

కేంద్రగ్రంథాలయం వద్ద విద్యార్థులతో కలెక్టర్ మను చౌదరి

బాలలు అన్ని రంగాల్లో రాణించాలి

సిద్దిపేట కలెక్టరేట్,నవంబర్ 14: పిల్లలందరూ కలిసిమెలిసి సంతోషంగా ఉండాలని, బాలలు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ మను చౌదరి ఆకాంక్షించారు. గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. బాలల సంరక్షణ కేంద్రాల్లో చిన్నారులకు వ్యాసరచన పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సంక్షేమ అధికారి శారద, అదనపు డీసీపీ మల్లారెడ్డి, పంచాయతీ అధికారి దేవకీదేవి, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి : డీఈవో

గజ్వేల్, నవంబర్ 14 : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని డీఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్‌ల్యాబ్‌ను ప్రారంభించిన అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఎంఈవో కృష్ణ, హెచ్‌ఎం కరిమొద్దీన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

మధుమేహ వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండాలి

గజ్వేల్, నవంబర్ 14: మధుమేహ వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా దవాఖాన సుపరింటెండెంట్ సాయికిరణ్ అన్నారు. గురువారం మధుమేహ దినం సందర్భంగా ర్యాలీ తీశారు. కార్య క్రమంలో ఐఎంఐ వైద్యులు లింగం, నాగమున్నెయ్య, డాక్టర్ నవ్య, సువర్ణ, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ర్యాలీ తీస్తున్న వైద్యులు

ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

కొమురవెల్లి, నవంబర్ 14 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ అన్నారు. గురువారం సీపీఎం మండల నూతన కమిటీని 11 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సీపీఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టిపెట్టాలి

నారాయణరావుపేట : అయిల్ పామ్ మొక్కలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

చిన్నకోడూరు: గంగాపూర్‌లో పరిశీలిస్తున్న అధికారి జయంత్ కుమార్

నారాయణరావుపేట, నవంబర్ 14 : మండల పరిధిలోని గుర్రాలగొందిలో ఏడీఏ పద్మ ఆధ్వర్యంలో గురువారం ఆయిల్‌పామ్ మొక్కలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆయిల్‌పామ్ మొక్కలను సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్‌తో అధిక లాభాలు పొందవచ్చునన్నారు. ఏవో పరుశురాంరెడ్డి, ఏఈవో మౌనిక రైతులు పాల్గొన్నారు.

చిన్నకోడూరులో..

చిన్నకోడూరు, నవంబర్ 14: ఆయిల్‌పామ్‌లో పప్పుధాన్య పంటలు వేయడంతో పంటకు ఎరువుగా అదనపు అధిక లాభాన్ని పొందవచ్చని మండల వ్యవసాయాధికారి జయంత్ కుమార్ తెలిపారు. చిన్నకోడూర్ మండలం గంగాపూర్‌లో ఆయిల్‌పామ్ తోటలను మండల వ్యవసాయాధికారి పరిశీలించి కలుపు, నీటి, ఎరువుల యాజమాన్యం పద్ధతులను రైతులకు వివరించారు. ఏఈవో లక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యలు కాల్చడంతో నేల సారం తగ్గుతుంది..

యాసంగి పంట సాగుకి సిద్ధమవుతున్న రైతులు ప్రస్తుతం కోసిన వరి కొయ్యలను పొలంలోనే కాల్చడంతో నేల సారం కోల్పోతుందని మండల వ్యవసాయ అధికారి జయంత్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని గంగాపూర్ గ్రామంలో రైతుల పొలాలను సందర్శించి రైతులు పలు సూచనలు చేశారు. ఏఈవో, రైతులు ఉన్నారు

రిటైర్డ్ తెలుగు పండిత్ వెంకట్రామయ్య శర్మ మృతి

రాయపోల్, నవంబర్ 14 : మండలంలోని రామారం గ్రామానికి చెందిన రిటైర్డ్ తెలుగు పండితు డు, పూరోహితులు వెంట్రామయ్య శర్మ గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఎన్నో ఏండ్లుగా తెలుగు పండితుడిగా రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను బోధించిన వెం కట్రామయ్య శర్మ మృతి పట్ల పూర్వ విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు.

వెంకట్రామయ్య శర్మ (ఫైల్)

సిద్దిపేట టౌన్ : పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జడ్జి స్వాతిరెడ్డి

దుద్దెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జిల్లా విద్యాధికారి ఈ.శ్రీనివాస్‌రెడ్డి

బాలల హక్కులు,చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సిద్దిపేట టౌన్,నవంబర్ 14 : బాలల హక్కుల చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని జడ్జి స్వాతిరెడ్డి సూచించారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని స్థానిక అంబిటాస్ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి స్వాతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ నైతిక విలువలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అంతకు ముందు డ్రాయింగ్, వ్యాసరచన,ఉపన్యాసం పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.

కొండపాకలో..

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 14 : కొండపాక, కుకునూరుపల్లి మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపాక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రత్యేకంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. దుద్దెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఈ. శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఘనంగా పుడ్ ఫెస్టివల్

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 14 : బాలల దినోత్సవం పురస్కరించుకొని కొండపాక మండల కేంద్రంలోని వేద ఇంటర్నేషనల్ స్కూల్‌లో పుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు విద్యార్థుల ద్వారా తయారు చేసిన 100 స్టాళ్లను మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభ్రత, పౌష్టికాహారం పట్ల విద్యార్థులకు ఇలాంటి పుడ్ ఫెస్టివల్ ద్వారా అవగాహన కల్పిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ పిల్లట్ షబాబీ, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

జేఏసీ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

కొమురవెల్లి, నవంబర్ 14 : ఈ నెల 30న చేపట్టే చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ కొమురవెల్లి మండలాధ్యక్షుడు చెరుకు రమణారెడ్డి కోరారు. గురువారం కొమురవెల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈ నెల 24న సమావేశం ఏర్పాటు చేసి కమిటీలు వేయడంతో పాటు ఈ నెల 30న జేఏసీ సంకల్ప యాత్రను నిర్వహించనున్నట్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ నాయకులు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

అహ్మదీపూర్‌లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, నవంబర్ 14 : గడిచిన పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చిందని ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అహ్మదీపూర్ గ్రామానికి చెందిన వడ్ల నరేశ్‌కు రూ.26, 500, సిద్దోళ్ల లక్ష్మి రూ.13,500, సంధ్య రూ.34,000, బుర్కి భాగ్య రూ.13, 500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. అమలుకాని హామీలిచ్చి నేడు అన్ని వర్గాల వారిని మోసం చేశారన్నారు. నాయకులు రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేశ్‌గౌడ్, అహ్మద్, నిజాం, ఆనందం, రామగౌడ్, బాలయ్య, బుచ్చిరెడ్డి, సత్యగౌడ్, కిష్టారెడ్డి, శ్రీనివాస్, అయ్యాలం భిక్షపతి పాల్గొన్నారు.

గ్రంథాలయాలను బలోపేతం చేయాలి

మిరుదొడ్డి, నవంబర్ 14 : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు దిక్సూచిగా మారిన గ్రామాల్లోని గ్రంథాలయాలను రాష్ట్ర ప్రభుత్వం పటిష్టం చేయాలని సిటీజన్ కలెక్టీవ్ కేరింగ్ (సీసీసీ) జిల్లా కన్వీనర్ సూకురి ప్రవీణ్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా గ్రంథాలయాల చైర్మన్ లింగ మూర్తికి గ్రంథాలయాలను పటిష్టం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక, మిరుదొడ్డి గ్రంథాలయాల్లో మౌలిక వసతులు సమకూర్చి డిజిటల్ లైబ్రరీలుగా మార్చాలని కోరా రు. కీసరి స్వామి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ లింగమూర్తికి వినతి పత్రం అందజేస్తున్న సూకురి ప్రవీణ్

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

రాయపోల్, నవంబర్ 14 : విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో లక్ష్యాని ఎంచుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాళాశాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఇంటర్‌లో మంచి ర్యాంకులు సాధించాలని ఆయ న అకాంక్షించారు. ప్రిన్సిపాల్ మధు శ్రీవాస్తవ, అధ్యాపకులు, విదార్థులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత అభివృద్ధికి కృషి చేస్తా

హుస్నాబాద్‌టౌన్, నవంబర్ 14 : శాసనమండలికి తనను పంపిస్తే నిరుద్యోగ యువత అభివృద్ధికి కృషిచేస్తానని రాష్ట్ర ప్రభుత్వాధిమోత పాఠశాల యజమాన్య సంఘం ముఖ్య సలహాదారుడు, ప్రజ్ఞా వికాస అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని పలు పాఠశాలలోని పట్టభద్రులను గురువారం ఆయన కలుసుకొన్నారు. ఈ సందర్భంగా శేఖర్‌రావు మాట్లాడుతూ పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేయాలని కోరారు. సమావేశంలో కాయిత నారాయణరెడ్డి, నాగిడి నర్సింహారెడ్డి, కాయిత శ్రీధర్‌రెడ్డి, మన్నన్ తదితరులు ఉన్నారు.

ఆలయ భూములను ఆక్రమిస్తే సహించేది లేదు..

మర్కూక్, నవంబర్14 : పరిశ్రమ నిర్వాహకులు దేవాలయానికి సంబంధించిన భూములను ఆక్రమిస్తే సహించేది లేదని మండలంలోని కర్కపట్ల గ్రామస్తులు హెచ్చరించారు. మర్కూక్ మండలం కర్కపట్ల పారిశ్రామిక వాడలో ఉన్న మత్తడి మైసమ్మ దేవాలయం చుట్టూ ఓ పరిశ్రమకు చెందిన నిర్వాహకులు ప్రహరీ నిర్మిస్తున్నారు. ఈ విషయంలో గ్రామస్తులు అభ్యంతరం తెలుపుతూ గురువారం అందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం,సీఐ మహేందర్‌రెడ్డి,టీజీఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధ,మర్కూక్ తహసీల్దార్ అరీఫా, ఎస్సై దామోదర్ ఘటనా స్థలానికి వెళ్లారు. గ్రామస్తులతో పరిశ్రమ నిర్వాహకులతో దేవాలయానికి సంబంధించిన భూముల గురించి చర్చించారు. దశాబ్దాలుగా ఆలయం చుట్టే ఉన్న భూముల్లో గ్రామస్తులు వేడుకలు జరుపుకొంటున్నారు. పరిశ్రమకు సంబంధించిన కొంత భూమిని వదిలిపెట్టి మిగతా భూమిలో ప్రహరీ నిర్మించుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంలో పరిశ్రమ నిర్వాహకులు ఒప్పుకోలేదు. దీంతో గ్రామస్తులు పరిశ్రమ నిర్వాహకులను మర్కూక్ తహసీల్‌కు పిలిపించి అధికారులు సమావేశం నిర్వహించారు. సామరస్యంగా సమస్యను పరిష్కరించాలని అందరూ ఈ విషయంలో సంయమనం పాటించాలని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం సూచించారు. సుగుణాకర్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ సింగం సత్తయ్య,గురువారెఎడ్డి,కనకయ్యగౌడ్,గ్రామస్తులు ఉన్నారు.

రాముని బండ జాతరొచ్చింది..

జగదేవ్‌పూర్ నవంబర్14 : మండలం జంగంరెడ్డిపల్లె రామునిబండ దేవాలయం కార్తిక పౌర్ణమి ఉత్సవాలకు ముస్తాబైంది. ప్రతి ఏటా కార్తిక పౌర్ణమి రాముని బండ జాతర ఉత్సవాలు ప్రారంభై ముడు రోజుల పాటు వైభవంగా జరుగుతాయి. అన్ని ఏర్పాట్లు చేశామని మాజీ సర్పంచ్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

వ్యక్తి అదృశ్యం

తొగుట నవంబర్ 14 : వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండల కేంద్రంలో అలస్యంగా గురువారం వెలుగులోకి వచ్చింది. తొగుట ఎస్సై రవింతారావు తెలిపిన వివరాల ప్రకారం.. తొగుట మండల కేంద్రానికి చెందిన ఆదిమూలం వెంకటేశ్ (41) ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై రవికాంతారావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మందుబాబులకు జరిమానా

గజ్వేల్, నవంబర్ 14: మద్యంతాగి వాహనాలు నడిపిన 30 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ మురళి తెలిపారు. పట్టణంలోని ప్రధాన చౌరస్తాల వద్ద గురువారం వాహనాలను తనిఖీ చేయగా, పట్టుబడిన 30 మంది మందుబాబులకు రూ. 23వేల జరిమానాను జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ విధించింది

సంతాపం

నారాయణరావుపేట, నవంబర్ 14 : మండల పరిధిలోని జక్కాపూర్ గ్రామానికి చెందిన గ్రామ బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ కోంపెల్లి సాగర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు త్రీవ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో తన దైన శైలిలో పని చేశారని, పార్టీలో యువ విద్యార్థి నాయకుడిగా సేవలు అదించాలని కొనియాడారు.

పరామర్శ

చేర్యాల, నవంబర్ 14 : ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య వ్యవసాయ బావి వద్ద పనులు చేస్తూ ప్రమాదానికి గురై చేయి విరిగింది. గురువారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. మున్సిపల్ బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, బీఆర్‌ఎస్ నాయకుడు చేతిరెడ్డి సందీప్‌రెడ్డి బీరయ్యను పరామర్శించారు.

పాఠశాలకు ప్రింటర్ విరాళం

ప్రింటర్ అందజేస్తున్న నర్సింహులు

చేర్యాల, నవంబర్ 14 : మండలంలోని నాగపురి ప్రాథమిక పాఠశాలకు గురువారం ప్రజ్ఞాపురం నర్సింహులు రూ. 20 వేల ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు. పాఠశాలలో హెచ్‌ఎం మల్లికార్జున్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రింటర్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా సర్కారు బడిని తయారు చేయాలని తమ వంతుగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. నల్లపోచమ్మ ఆలయ చైర్మన్ గూడెం మహేశ్, మాజీ సర్పంచ్ బండమీది సంతోషి కరుణాకర్, పాఠశాల చైర్మన్ శోభ, ఉపాధ్యాయులు బాల్‌రెడ్డి, సంపత్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం ప్రింటర్ అందజేసిన నర్సింహులను ఉపాధ్యాయులు సన్మానించారు.

పిచ్చికుక్క దాడిలో ఐదుగురికి గాయాలు

హుస్నాబాద్‌టౌన్, నవంబర్ 14 : గ్రామ సింహాలు మళ్లీ రెచ్చిపోయాయి.. పిచ్చికుక్క దాడి ఘటనతో ఐదుగురికి గాయాలయ్యాయి. ఆ సంఘటనతో పట్టణవాసులు కుక్కలు కనిపిస్తే భయంతో గజగజ వణికిపోతున్నారు. హుస్నాబాద్ పట్టణంలో గురువారం పిచ్చికుక్క దాడి చేసింది. స్థానిక ఎల్లంబజార్, టీచర్స్‌కాలనీ, మల్లెచెట్టుచౌరస్తాలో పిచ్చికుక్క స్వైర్యవిహారం చేస్తూ పలువురిపై దాడి చేయడంతో బొల్లి నీలవ్వ, సింగసారం పోచమ్మ, లక్ష్మి, పుష్ప, రాజులకు గాయాలయ్యాయి. గాయపడిన వీరిని హుస్నాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. నీలవ్వ, లక్ష్మీల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు వైద్యులు తెలిపారు.

'పది' పరీక్షలకు సిద్ధంగా ఉండాలి

మిరుదొడ్డి, నవంబర్ 14 : రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరం మార్చి నెలలో నిర్వహించే పదో తరగతి వార్షిక పరీక్షలకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ పరీక్షల జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మయ్య అన్నారు. గురువారం మిరుదొడ్డిలో దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట, అక్బర్‌పేట-భూంపల్లి, దౌల్తాబాద్ మండలాలకు చెందిన జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులతో పది పరీక్షలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంఈవోలు ప్రవీణ్ బాబు, ప్రభుదాస్, అంజయ్య, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

గజ్వేల్, నవంబర్ 14: నేడు శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గురువారం డీఎం పవన్ కుమార్, హుస్నాబాద్ డిపో డీఎం వెంకటేశ్వర్లు తెలిపారు.